నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 12, డిసెంబర్ 2023 పేజీలు: 04



# ఎమ్మెల్యే వంశీకృష్ణకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సన్మానం..



- అహంకార వలసవాదిని ఓడించి మంచి తీర్పు ఇచ్చారు
- అభివృద్ధి అంటే ఏంటో ఎమ్మెల్యే చేసి చూపిస్తాడు
- రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి ఆంగోతు గణేష్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 11:

గత దశాబ్ది కాలం నుండి బీఆర్ఎస్ పార్టీ అధికార ఎమ్మెల్యేగా అచ్చంపేటలో కొనసాగిన అహంకార పూలసవాది అయిన గువ్వల బాలరాజును ఈ ప్రాంత ప్రజలు ఓటు హక్కుతో తగిన బుద్ధి చెప్పి చిత్తుచిత్తుగా ఓడించారని తెలంగాణ రాష్ట్ర మిగతా 2లో..





# సన్మానంతో సందడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

- ఎమ్మెల్యే వంశీకృష్ణను అభినందనలతో సన్మానం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

ఉమ్మడి మహబూబ్నగర్ (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ (డిసెంబర్ 11):

అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ గెలుపొందిన తధానంతరము మొదటిసారిగా అచ్చంపేట నియోజకవర్గా నికి రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు వివిధ సంఘాల ప్రముఖులు డాక్టర్ వంశీకృష్ణను కలిసి పూల బొకే ఇస్తూ సన్మానం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు అదేవిధంగా కార్యకర్తలు అచ్చం పేట అభివృద్ధి చెందాలంటేనే డాక్టర్ వంశీకృష్ణ గతోనే అని తెలియజేస్తూ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ అచ్చంపేట పట్టణం మహిళా కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సి శ్రావణి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ చేదురుబావి తండా వార్డ్ నెంబర్ మత్రు నాయక్ సిపిఎం జిల్లా నాయకుల పర్వతాలు సన్మానం చేశారు

# నిల్వ ఉన్న నల్లబెల్లం నీటి పాలు..

## 500 బస్తాలు, 15 వేల కేజీల నల్ల బెల్లం డిండి ప్రధాన కాలువలో పడవేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు

- ఆరు నెలల వ్యవధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ బెల్లం
- జిల్లా ఎక్సైజ్ సూపర్నెంట్ ఫయాజుద్దీన్ ఆదేశాల మేరకు నిల్వబెల్లం పడవేత
- అచ్చంపేట రీజినల్ ఎక్సైజ్ జ్ సీఐ కృష్ణయ్య వెల్లడి



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 11:

గత ఆరు నెలలుగా అచ్చంపేట నియోజకవర్గం లోని అక్రమంగా నల్లబెల్లం వ్యాపారం కొనసాగిస్తున్న వారి దగ్గర నుండి వివిధ కేసుల రూపంలో పట్టుబడిన నల్లబెల్లం నిల్వ ఉండడం పట్ల నాగర్ కర్నూల్ ఎక్సైజ్ శాఖ సూపర్నెంట్ ఫయాజుద్దీన్ ఆదేశాల మేరకు నల్ల బెల్లం పడవేయడం జరిగిందని అచ్చంపేట ఎక్సైజ్ శాఖ సీఐ కృష్ణయ్య తెలిపారు. సోమవారం అచ్చంపేట ఎక్సైజ్ కార్యాలయంలో గత ఆరు నెలల నుండి నిల్వ ఉంచిన నల్లబెల్లం దుర్వాసన రావడం పట్ల కూలీలతో 500 బస్తాలు, సుమారు మిగతా 2లో..

# ఎమ్మెల్యే వంశీకృష్ణకు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సన్మానం

(మొదటిపేజీ తరువాయి..)

టిపిసిసి కార్యదర్శి ఆంగోతు గణేష్ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని నూతనంగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు రాష్ట్ర టి పి సి సి కార్యదర్శి ఆంగోతు గణేష్ ప్రశంసించి సాధారణంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ స్వగృహంలో సోమవారం పూల బొక్కెన అందించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టి పి సి సి ఆంగోత్ గణేష్ మాట్లాడుతూ.. అహంకార అధికార పొగరుతో ఎవరిని లెక్కచేయకుండా నియోజకవర్గ ప్రజలు ఓటేసి గెలిపిస్తే అందుకు ప్రజలపై చిర్రు బుర్రు మనకొంటూ తను ఈ ప్రాంతానికి ఏకచిత్రాధిపతిగా వ్యవహరిస్తూ ఎవ్వరిని కూడా లెక్కచేయకుండా నేనే రాజు నేనే మంత్రి అన్న విధంగా ఉన్న గువ్వల బాలరాజుకు అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన తమ అమూల్యమైన ద్వారా గువ్వల బాలరాజును చిత్తు చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పారన్నారు. అహంకారానికి ఆత్మగౌరవానికి జరిగిన ఎన్నికల్లో అచ్చంపేట ప్రజలు అహంకారం అనే మాట లేకుండా ఆత్మగౌరవంతో స్వేచ్ఛగా ఉండేందుకు వలసవాది అయిన గువ్వల బాలరాజును ఇంటికి పంపించారన్నారు. అచ్చంపేట అభివృద్ధి అంటే ఏంటో మన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేసి చూపెడతారన్నారు. అచ్చంపేట ప్రజలే తన ఊపిరి, శ్వాస గా ప్రయాణిస్తూ నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నాయకుడు మన ఎమ్మెల్యే వంశీ అన్నారు. ఇకముందు ప్రజా పరిపాలన సాఫీగా సాగేందుకు క్షేత్రస్థాయిలో ముందుకు వెళ్తారు అన్నారు. ఓడిపోయామని దుర్మార్గమైన ఆలోచనతో క్యాంప్ కార్యాలయంలో చిల్లర దొంగతనాలు చేసి ఫర్నిచర్ తో సహా ఎత్తుకపోవడం సిగ్గుచేటు అనిపించలేదా అని మండిపడ్డారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో నిలబడి కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో ముందుకు తీసుకు పోయిన నాయకుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. నియోజకవర్గ ప్రజలు గెలిచి నిలిచి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సక్రు నాయక్, వెంకట్రామ్ నాయక్, గంగాధర్ లతో కొంతమంది పాల్గొన్నారు.

# జిన్నుకుంటా మైసమ్మ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, ప్రత్యేక పూజలు

ఉమ్మడి మహబూబ్నగర్ (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ (డిసెంబర్ 11):



నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండలం పరిధిలో ఉన్నటువంటి జనుకుంట మైసమ్మను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గెలుపొందిన మొదటిసారి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది ఎన్నికల ముందు మొక్కుకున్న ముక్కు తీర్చుకోవడం కోసం ప్రత్యేక సమయం తీసుకొని అమ్మవారి దేవాలయము దగ్గర పూజలు నిర్వహించడం జరిగినది వారితోపాటు బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉద్యమ నేత అడ్వకేట్ రాజేందర్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు కాశన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే విశ్వకర్మీయులకు న్యాయం..

ఉమ్మడి అమ్రాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 11:



తెలంగాణ వచ్చిన ఈ 10 సంవత్సరాల్లో విశ్వకర్మలు అనేక కష్టాలు పడ్డారని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి చరణ్ విశ్వకర్మ మరియు ప్రధాన కార్యదర్శి దయాకర్ సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వకర్మలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్తో ఇప్పటి నుంచి ప్రజా పాలన మొదలయ్యిందని, కాంగ్రెస్ విశ్వకర్మలకు తప్పక న్యాయం చేస్తుందన్నారు.



# నిల్వ ఉన్న నల్లబెల్లం నీటి పాలు

(మొదటిపేజీ తరువాయి..)

15 వేల కేజీల నల్ల బెల్లంను తెలకపల్లి సమీపంలోని రాయగిరి డిండి ప్రధాన కాలువలో బెల్లాన్ని నీటిలో పడవేయడం జరిగిందని ఎస్సై బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్ కుమార్ ఎక్సైజ్ శాఖ బృందం పాల్గొన్నారు.



# పేదలకు సాయం చేయడంలోనే ఆనందం

- తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆటా పాలుపంచుకుంటుంది
- నల్లమల సమీపంలో గల నాగర్ కర్నూల్ జిల్లాలో పలు ఆర్థిక సహాయ సేవలు
- పాల్గొన్న ఆటా వేడుకల చైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా

ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 11




పేదలకు సహాయం చేయడంలో ఆనందం ఉంటుందని ఆటా వేడుకల చైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా అన్నారు. నల్లమల అడవుల సమీపంలో గల నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండల పరిధిలోని దోమలపెంట హై స్కూల్ లో బ్రహ్మగిరి సేవా సొసైటీ వారి సంవంట సహకారంతో స్కూల్ బ్యాగులు, కంప్యూటర్ సిస్టమ్, స్మార్ట్ టీవీ, స్కూల్ పెయింటింగ్ కు మొత్తం 25,000 రూపాయల ఆర్థిక సహాయం, వారికి వైద్య సేవలు అందేలా సమన్వయం, అలాగే మన్ననూర్ రేంజ్ కు చెందిన బౌరాపూర్ లో చెంచు గిరిజనులను ఆటా టీమ్ సందర్శించి, వారితో మాట్లాడి వారికి నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు, చెప్పులు, కొంత ఆర్థిక సహాయం లాంటి సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జయంత్ చల్లా మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆటా పాలుపంచుకుంటుంది అన్నారు. ఇక్కడి గిరిజనులకు సేవ కార్యక్రమాలు చేపట్టడం మాకు చాలా స్ఫూర్తిని ఇచ్చింది అన్నారు. ఇక్కడి ప్రాంత అభివృద్ధి కొరకు స్థానిక ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ తో చర్చించామని తెలిపారు. ప్రభుత్వం తరుపున ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అభ్యర్థించామని అన్నారు. గిరిజనులు మమ్మల్ని స్వాగతించిన తీరు నిజంగా అద్భుతమన్నారు. ఇక్కడి వారికి ఇంకేమైనా సహాయం కావాలన్నా ఆటా తరుపున చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటా వేడుకల కో చైర్ వేణు సంకినేని, ఆటా సెక్రెటరీ రామకృష్ణారెడ్డి అల, ఆటా కోశాధికారి సతీష్ రెడ్డి, 18వ ఆటా కాన్ఫరెన్స్ నేషనల్ కో ఆర్డినేటర్ సాయి సుధిని, ఆటా జాయింట్ సెక్రటరీ రవీందర్ గూడూరు, మీడియా కో ఆర్డినేటర్ ఈశ్వర్ బండా, పాస్ట్ ప్రెసిడెంట్ కరుణాకర్ మాధవరం, ఆటా బోర్డు ఆఫ్ ట్రస్టీస్ నరసింహారెడ్డి ద్యాసాని, కాశీ కొత్త, రాజ్ కక్కర్ల, ఆటా ఇండియా కో ఆర్డినేటర్ అమృత్ ముళ్ళపూడి, స్థానిక కో ఆర్డినేటర్ శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా రంజక పాలనే మా లక్ష్యం..

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ డిసెంబర్ 11:**





ప్రజల అభీష్టం మేరకు ప్రజా రంజక పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయన తొలిసారి సోమవారం ఉదయం వనపర్తికి వచ్చారు. అంతకుముందు కొత్తకోట సమీపంలోని కానాయపల్లి స్టేజి దగ్గర ఉన్న కోటిలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వనపర్తికి బయలుదేరిన ఆయనకు దారి పొడవునా పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. మొదట రాజపేటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నూతన శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తధానంతరం రాజపేట గ్రామస్తులతో పాటు చుట్టూ ఉన్న తండాల నుంచి వచ్చిన మహిళలను ఆత్మీయంగా పలకరించారు. అక్కడే ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల చిరు సన్మానాన్ని స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేసే కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ఎక్కి నాగవరం దాకా ప్రయాణించారు. అక్కడి నుంచి స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీ ద్వారా భగీరథ విగ్రహం దగ్గరకు చేరుకున్నారు. అక్కడ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామన్నారు. బిఆర్ఎస్ పాలకుల అహంకారానికి, ప్రజలకు మధ్య జరిగిన యుద్ధంలో ప్రజలే గెలిచారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పాలన సాగుతుందన్నారు. వనపర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించామని అందులో భాగంగానే తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా వనపర్తికి వస్తున్న క్రమంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. అలాగే మిగిలిన అన్ని పథకాలను ఒక క్రమ పద్ధతిలో అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, రాజపేటకు చెందిన బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి



- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 11:**

తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టనున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అధికారులను సూచించారు. వనపర్తి నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా ఎంపికైన తర్వాత సోమవారం సాయంత్రం తొలిసారిగా స్థానిక ఐ.డి. ఒ.సి. ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధ్యక్షతన జిల్లా అధికారులతో తొలి పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాసన సభ్యుడిగా ఎన్నికై ఐ.డి ఒ .సి లోకి తొలిసారి వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్, అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛం అందించి శాలువలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను పక్షపాతం లేకుండా పారదర్శకంగా నిర్వహించారని జిల్లా యంత్రాంగాన్ని, అధికారులను ప్రశంసించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించడం జరిగింది. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలలో తొమ్మిదవ తేదీన రెండు గ్యారంటీలను మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయాన్ని రూ. 10 లక్షలకు పెంచటం అమలు చేయటం జరిగిందన్నారు. రెండు మూడు రోజుల్లో వనపర్తి జిల్లాలో ఆయా శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తామన్నారు. అందువల్ల గత 10 సంవత్సరాల్లో ఆయా స్కీమ్ ల వారీగా మంజూరు అయిన నిధులు, వాటి ఖర్చు, పూర్తి చేసిన పనులు తదితర పూర్తి వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేసుకోవాలని అధికారులను సూచించారు. ఇంజనీరింగ్, మున్సిపాలిటీ, వ్యవసాయ అనుబంధ శాఖలు తదితర అన్ని శాఖల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ..... ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేవిదంగా ఆయా శాఖల అధికారులు, జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, స్థానిక శాసన సభ్యులతో కలిసి శాఖల వారీగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సొమ్మొకరిది సోకొకరిది

- పట్టుపడ్డ బెల్లం కూలీల పాలు
- బహిరంగ ప్రదేశంలో బెల్లం పంచుకుంటున్న కూలీలు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ డిసెంబర్ 11:**

రాజుల సొమ్ము రాళ్లపాళ్లు అన్న విధంగా అచ్చంపేట నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ అధికారులకు పట్టుబడ్డ బెల్లం అధికారుల ఇష్టానుసారంగా కూలికి వచ్చిన వారికి కాటన్లకొద్ది బెల్లం ఇవ్వడం పట్ల బహిరంగ ప్రదేశంలో బెల్లం పంచుకుంటున్నారు. సోమవారం నాగర్కర్నూల్ ఎక్సైజ్ శాఖ సూపర్నెంట్ ఆదేశాల మేరకు అచ్చంపేట ఎక్సైజ్ కార్యాలయంలో గత ఆరు నెలల క్రితం నుండి నిల్వ ఉంచిన నల్ల బెల్లం పడవేయాలని ఆదేశాలు జారీ చేయడం పట్ల కూలీలను రప్పించుకొని నిల్వ ఉన్న నల్లబెల్లాన్ని పడవేశారు. తధానంతరం అచ్చంపేట ఎక్సైజ్ కార్యాలయం ముందు కూలీలకు బెల్లం కాటన్ ను ఇవ్వడంతో నలుగురు చూస్తుండగానే బహిరంగ ప్రదేశంలో పంచుకుంటున్న దృశ్యాలను ఫోకస్ న్యూస్ తెలుగులోకి తెచ్చింది. ఏం చేసినా కరెక్టే అన్నట్టుగా ఎక్సైజ్ శాఖ అధికారులు కాకి లెక్కలకే పరిమితమై తమ ఇష్టానుసారంగా పట్టుబడ్డ మద్యం, బెల్లంను అధికారికంగా తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.









# ఆలయాలలో మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

- ఉమామహేశ్వర దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు
- హజ్రత్ నిరంజన్ షావలి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**(నేటి ఫోకస్ న్యూస్)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఆర్. భరత్**

అచ్చంపేట నియోజకవర్గం అసెంబ్లీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా రంగాపూర్ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ఉమామహేశ్వర దేవస్థానానికి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు, వేద పండితుల మంత్రోత్సవం నడుమ ప్రత్యేక ఆశీర్వాదము ఎమ్మెల్యే వంశీ తీసుకున్నారు. అదేవిధంగా దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకు ప్రత్యేక%శీ%గా శాలువతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. తదానంతరం రంగాపూర్ గ్రామంలో ఉన్నటువంటి హజ్రత్ నిరంజన్ షావలి దర్గా వద్ద మైనార్టీ దర్గా కమిటీ మత పెద్దలతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మరియు అచ్చంపేట పట్టణంలోవున్న కన్యాక పరమేశ్వరి దేవస్థానంలోని అమ్మవారిని అదేవిధంగా సాయిబాబా టెంపుల్ లో ఉన్నటువంటి ఆంజనేయ స్వామిని శిరిడి సాయిబాబాను



ప్రత్యేక పూజలు చేయడం జరిగినది కార్యక్రమంలో దర్గాతండా సర్పంచ్ లచ్చు నాయక్, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి, గృహలక్ష్మి చేయూత భరోసా కార్డులు ఇస్తామంటూ
# లక్ష్మీ కంప్యూటర్స్ ఘరానా మోసం



**ఉమ్మడి మహబూబ్ నగర్ (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-భరత్ అచ్చంపేట (డిసెంబర్ 11):**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగమైన మహాలక్ష్మి, గృహలక్ష్మి, చేయూత భరోసా, కార్డుల పేర్లతో అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన నియర్ అండ్ డియర్ హెూమ్ నీడ్స్ పక్కన గల లక్ష్మీ కంప్యూటర్స్ యజమాన్యం నకిలీ కార్డులు తయారుచేసి ప్రజల నుంచి డబ్బులు దండుకుంటూ ఘరానా మోసానికి పాల్పడ్డ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది లక్ష్మీ కంప్యూటర్స్ యజమాన్యం మహాలక్ష్మి, చేయూత, గృహలక్ష్మి, పథకాలకు ఈ కార్డు ఉంటేనే పథకాల అమలు అవుతాయని ప్రజల మోసగించి వారి వద్ద భారీ ఎత్తున డబ్బులు దండుకున్నారని ఇవన్నీ తప్పుడు కార్డులని తెలవడంతో లబ్ధిదారులు కంప్యూటర్స్ షాపు ముందు బార్లు తీరి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న కంప్యూటర్ యజమాని షాప్ తాళం వేసి హుడాయించారు.



## వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కలిసిన వీఆర్ఏలు

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 11:**

వీఆర్ఏ జేఏసీ తొర్రూర్ డివిజన్ నాయకులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారి సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు.గత 5 నెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలలో పనిచేస్తున్నాము. పని చేస్తున్న 23వేల మంది వీఆర్ఏలకు ఐ.డీ.లు లేకపోవడంతో,అలాగే జీతాలు రాక చాలా ఇబ్బందిపడుతున్నా రని వాపోయారు. ఆర్థిక, మానసికంగా ఇబ్బందులతో అనేక మంది వీఆర్ఏలు మరణించారన్నా రు. ఈ విషయాలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ తరఫున విన్నవించాలని వారు యశస్విని రెడ్డిని కోరారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి తన వంతు సాయం చేస్తానని యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా జనరల్ సెక్రటరీ దూగుంట్ల శ్రీనివాసరావు, ఉపేంద్ర, నవీన్, మురళి, ప్రభాకర్ వీఆర్ఏలు పాల్గొన్నారు.

